# కొల్లాపూర్‌కు పట్టణశోభ

- సందర్శకులను కట్టిపడేస్తున్న పార్కులు
- సెంట్రల్ లైటింగ్‌తో జిగేల్ వెలుగులు
- ఎమ్మెల్యే బీరం చొరవతో అభివృద్ధిలో పరుగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు



చుక్కాయపల్లి కాలనీవాసులతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి (ఫైల్)

కొల్లాపూర్, అక్టోబర్ 30: ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలో 4వ వార్డులో రూ.60లక్షలతో సుందరీకరణతో నిర్మించిన పార్కు సందర్శకులను కట్టిపడేస్తున్నది. ఇక్కడ ఇంత పెద్దఎత్తున పార్కు రూపుదిద్దుకుంటదని తాము కలలో కూడా ఊహించుకోలేదని వార్డు ప్రజలు అంటున్నారు. పార్కు చుట్టూ నలువైపులా సీసీరోడ్డు, దానిననుసరించే ఆహ్లాదకరంగా నాటిన పూలమొక్కలు సుందరవనంగా మారింది. పూర్తయిన పార్కును ఈనెల 9వతేదీన మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ చారి, ఆ వార్డు కౌన్సిలర్ పస్పులకృష్ణతో కలిసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళ్లలో పిల్లలు జారుడు బండలు, ఊయలల్లోనూ, పెద్దలు జాగింగ్ చేయడంతో సందడిగా మారిందని చుట్టుపక్కల ఇండ్ల వారు చెబుతున్నారు.

### అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలంలో..

1982లో నాటి ప్రభుత్వం పట్టణంలోని చుక్కాయపల్లికాలనీలో (ప్రస్తుతం 4వవార్డు)దళితులకు పక్కా ఇండ్లను నిర్మించి ఇచ్చింది. అప్పట్లో సుమారు అర ఎకరం 2వేల భూమిలో కాలనీపిల్లల ఆటల కోసం కేటాయించారు.ఆ స్థలంలో ఏపుగా ముళ్లపొదలు పెరగడంతోపాటు మురికికూపంగా మారింది. చుట్టుపక్కల జనాలు బహిర్భూమికి అందులోకి వెళ్తుండేవారు. దీంతో పందులకు స్థావరంగా మారింది. అంతేకాకుండా చుట్టుపక్కలవారు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తు వస్తున్నారు. ఈ స్థలాన్ని కాపాడకపోతే పరులపాలు కాకతప్పదని భావించిన ప్రస్తుతం 4వవార్డు కౌన్సిలర్ పస్పుల కృష్ణ పార్కు నిర్మించాలని సంకల్పించారు. తలచిన వెంటనే ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పార్కు నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో అంచనాలు చేసి ఇవ్వమని సూచించారు. కౌన్సిలర్ ఆగమేఘాలపై అంచనాలను తయారు చేసి సంబంధిత అధికారులకు అందజేసిన విషయాన్ని ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే బీరం చొరవ తీసుకొని రూ.60లక్షలు మంజూరు చేయించారు. వెంటనే టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి ఏప్రిల్‌లో యుద్ధప్రాతిపదికన పనులను ప్రారంభించి పూర్తిచేశారు. దీంతో పార్కుస్థలాన్నిం అన్యాక్రాంతం నుంచి కాపాడగలిగారు.

### వాకింగ్‌ట్రాక్..జారుడు బండలు

ఈ పార్కులో రాజమండ్రి నర్సరీ నుంచి పూలు, అందాన్నిచ్చే మొక్కలను తెప్పించి నాటారు. ఈ పార్కులో నాటిన పూలమొక్కలు సందర్శకుల మనసును కట్టిపడేసేలా సుందరీకరించారు. పిల్లలు ఊగేందుకు ఊయాలలు, జారుడుబండలు, పెద్దలు వాకింగ్ చేసేందుకు టైల్స్‌తో వాకింగ్‌ట్రాక్ నిర్మించారు. అతితక్కువ కాలవ్యవధిలో పార్కు నిర్మాణం యుద్ధప్రాతిపదికన సుందరీకరించి రూపురేఖలను మార్చేశారు. పార్కు చుట్టూ ఇనుప జాలితో ఫెన్సింగ్ ఏర్పాటుతోపాటు పార్కులోపలికి సందర్శకులు వెళ్లేందుకు వీలుగా నాలుగు వైపులా చిన్న గ్రిల్స్, ఒకటి ప్రధాన ద్వారం వద్ద పెద్ద గ్రిల్స్‌ను ఏర్పాటు చేశారు. పార్కు మధ్యలో ఒకటి పెద్ద ఎల్ఈడీ లైట్,12లైట్లు, ఓపెన్ జీమ్ ఏర్పాటు చేశారు. నగరాల్లో ఉండే పార్కులకు దీటుగా దళితవాడలో ఏర్పాటు చేసిన పార్కుతో ఆవార్డు ప్రజలు సంబుర పడిపోతున్నారు. ఒకప్పుడు ఈ కాలనీ అంటేనే పాలకులకు సైతం వివక్షకు గురైంది. అలాంటిది ఎమ్మెల్యే బీరం చొరవతో పార్కు నిర్మాణం చేయించడంతో ఇప్పుడు సందర్శకులతో నిత్యం సందడిగా కనిపిస్తోందని ఆ కాలనీవాసులు చెబుతున్నారు. ఈ పుణ్యం ఎమ్మెల్యే బీరం కట్టుకున్నారని, ఆయన మేలును ఏనాటికీ మరిచిపోమని ఆ వార్డు ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. నాటితో పోల్చితే ఇది చుక్కాయపల్లి కాలనీయేనా అన్నంతగా రూపురేఖలు మారిపోయాయి. అంతేకాకుండా ఆ కాలనీలోకి వచ్చే రహదారి పక్కన ఎడమ చేతిలో నీళ్ల కుండి, దానిపై ఓ వృక్షం, ఆ నీళ్లకుండి నుంచి నీళ్లధార ఆకారంలో ఉన్న ప్రతిమను ఏర్పాటు చేయడంతో సందర్శకులకు ఎంతో ఆకర్షణగా నిలిచింది.





## ఎమ్మెల్యే చొరవతో పార్కు నిర్మాణం



చుక్కాయపల్లి కాలనీ 4వవార్డులో రూ.60లక్షలతో అన్ని సుందరీకరణలు చేయడంతో నాకు ఎంతో తృప్తినిస్తుంది. ఎమ్మెల్యే బీరం స్పందించి పార్కు నిర్మాణం చేయించడం ఎమ్మెల్యే కృషిని మరిచిపోలేం. ఆ వార్డులో ఎంతో అభివృద్ధి చేయడానికి తమను ఎంతగానో ప్రోత్సాహించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

**- పస్పుల కృష్ణ, 4వవార్డు కౌన్సిలర్**

## ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం



అడవిని తలపించేలా ఉన్న ప్రభుత్వ స్థలంలో పార్కు నిర్మాణం చేయించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మా వార్డు ప్రజలం రుణపడి ఉంటాం. ఇరువై ఏండ్లు ఏ నాయకుడు పట్టించుకోలేదు. మా కాలనీలో పార్కు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే బీరం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. సారు చేసిన కృషిని మేం ఎప్పుడూ మరిచిపోలేం.

**- మధు-కాలనీ యువకుడు**

# పార్టీ బీమా.. ఎంతో ధీమా

- కార్యకర్తల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న సభ్యత్వ బీమా పథకం
- జోగుళాంబ గద్వాల జిల్లాలో 43కుటుంబాలకు లబ్ధి
- పార్టీపై నమ్మకంతో సైనికులా పనిచేస్తున్న కార్యకర్తలు

గద్వాల, అక్టోబర్ 27: అన్ని పార్టీలు కార్యకర్తలను ఓటు వేసే యంత్రాలుగా మాత్రమే వాడుకుంటున్నాయి. సీఎం కేసీఆర్ పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం సంభవించి మరణిస్తే ఆ కుటుంబాలు వీధిన పడకుండా చేయూత నివ్వాలని భావించి బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా ఏ పార్టీ కూడ కార్యకర్తల బాగోగుల గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన, సమావేశాలకు కార్యకర్తలను తరలించిన వారికి పార్టీ నుంచి ఎటువంటి భరోసా ఉండేది కాదు. కాని బీఆర్ఎస్‌లో కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందని నమ్మకం కలిగించి వారికి అండగా ఉండడంతో పాటు చేయూత నిస్తున్న ఏకైకా పార్టీ రాష్ట్రంలో బీఆర్ఎస్. బీఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకున్న కార్యకర్త సమావేశానికి వచ్చి ఏదైనా ప్రమాదానికి గురైనా, పార్టీ కోసం పని చేస్తున్న సమయంలో విధి వక్రీకరించి మరణించిన ఆ కుటుంబాలకు కోసం అండగా ఉండడానికి పార్టీ సభ్యత్వం తీసుకుని మరణించిన కుటుంబాలకు ఎటు వంటి మధ్య వర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షలు బీమా అందజేసి ఆ కుటుంబాలకు అండగా నిలుస్తుంది గులాబి జెండా అందుకే గులాబి జెండాను ప్రతి సామాన్య మానవుడి నుంచి కార్యకర్త వరకు జెండాను గుండెకు హత్తుకుని పార్టీ కోసం పని చేస్తున్నారు. దీనికి కారణం గులాబీ జెండా కార్యకర్తలకు అండగా ఉండడమే.

### పార్టీపై నమ్మకంతో..

తాము పార్టీ కోసం పని చేస్తే పార్టీ తమతో పాటు తమ కుటుంబాలను ఆదుకుంటుందనే భరోసా,నమ్మకంతో బీఆర్ఎస్ నాయకులతో పాటు కార్యకర్తలు పార్టీ కోసం నిరంతరం సైనికులా పని చేస్తున్నారు.తాము పార్టీ కోసం పని చేస్తున్న సమయంలో పార్టీ సభ్యత్వం తీసుకోవడంతో తమకు ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే తమ కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందనే ధీమా కార్యకర్తల్లో ఉంది.అందుకే పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్త మరణిస్తే వారి కుటుంబాలకు రూ.2లక్షలు అందిస్తూ ఆర్థిక చేయూత నిస్తున్నారు.దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీపై నమ్మకంతో పార్టీ కోసం పని చేస్తున్నారు.

### జిల్లాలో 43 కుటుంబాలకు లబ్ధి..

పార్టీ సభ్యత్వం నమోదు నుంచి జిల్లాలో సభ్యత్వం తీసుకొని మృచెందిన కుటుంబాలు జోగుళాంబ గద్వాల జిల్లాలో 43 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో గద్వాల నియోజకరవ్గంలో 26మంది, అలంపూర్ నియోజకరవ్గంలో 17 మంది ఉన్నారు. మొత్తం 43 కుటుంబాలకు సంబంధించి వారి నామినీలకు ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున బీఆర్ఎస్ రూ.86 లక్షలు చెల్లించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచింది. పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడంతో బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

**బీమా చెక్కు అందజేసిన అనంతరం పార్టీ కార్యకర్త ఫొటోను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**



## మా కుటుంబాన్ని ఆదుకుందిబీ ఆర్ఎస్



మాది సాధారణ కుటుంబం. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. మా కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ సుష్మా సూచన మేరకు, పార్టీపై ఉన్న అభిమానంతో నా కొడుకు సభ్యత్వం తీసుకున్నాడు. ప్రమాదవశాత్తు తుంగభద్రా నదిలో మునిగి చనిపోయాడు. ఏ దిక్కులేని మాకు పార్టీ బీమా ఉండడంతో మా కుటుంబానికి రూ. 2లక్షలు అందాయి. వచ్చిన డబ్బులను ఇద్దరు బిడ్డలు, కుమారుడు పేరుమీద బ్యాంకులో డిపాజిట్ చేశాను. పిల్లలు కస్తూర్బా పాఠశాలలో చదువుతున్నారు. రాజకీయ పార్టీలు కార్యకర్తలు, అభిమానులను వాడుకుని వదిలేస్తాయి.. కాని బీఆర్ఎస్ పార్టీ నమ్మిన వారికి నమ్మకంగా బీమా ఇచ్చి ఆదుకుంది. చాలా సంతోషంగా ఉంది. పార్టీ వ్యవస్థాపకులు, సీఎం కేసీఆర్ సార్, పార్టీ సభ్యత్వం చేయించిన సుష్మకు ధన్యవాదాలు.

**- ఎల్లమ్మ, కార్యకర్త తల్లి, అలంపూరు**

## కార్యకర్తలకు అండగా పార్టీ ఉండడం సంతోషం



కార్యకర్తలను ఏ పార్టీలైనా వారి కోసం వాడుకుంటారు. ఏదైనా జరిగితే పరామర్శ తప్పా.. ఏమి ఉండదు. కాని బీఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకొని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు ఏదైనా ఆపద సంభవించి మరణిస్తే వారి కుటుంబాలకు రూ.2లక్షలు ఇవ్వడం సంతోషంగా ఉంది. నాభర్త పార్టీ కోసం పని చేశారు. అనుకోని ఘటనలో మరణించాడు. పార్టీ గుర్తు పెట్టుకొని మా ఇంటిదగ్గరకు వచ్చి రూ.2లక్షల ఇన్సూరెన్స్ ఇచ్చారు. ఆ డబ్బుతో కొంత అప్పులు కట్టుకున్నాం. ఆరోగ్య సమస్యలకు కొంత మేర ఖర్చు చేశాం. అందుకే కార్యకర్తల కుటుంబాలకు ఏదైనా జరిగితే పార్టీ ఆదుకుంటుందనే నమ్మకం ఉంది.

**- ఈరమ్మ, నెట్టెంపాడ్, ధరూర్**